ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 27.03.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలో 12వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలాన్ని ప్రారంభిస్తుంది.
2. భారత్ - చైనా సంబంధాల్లో – విభేదాలు - వివాదాలుగా , పోటీ - ఘర్షణగా మారకూడదని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జై శంకర్ అన్నారు.
3. అమెరికాలోకి దిగుమతి చేసుకున్న అన్ని వాహనాలపై 25 శాతం సుంకాన్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.
4. ఢిల్లీలో జరుగుతున్న ఖేలో ఇండియా పారా గేమ్స్ 2025 ముగింపు వేడుకలు ఈరోజు సాయంత్రం జరుగుతాయి.

**MORN. COAL-AUCTION**

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలో 12వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలాన్ని ప్రారంభిస్తుంది. వేలం వేయనున్న గనుల్లో 13 బొగ్గు గనులు పూర్తిగా అన్వేషించినవి ఉండగా మరో 12 పాక్షికంగా గుర్తించినవి ఉన్నాయి. ఈ బొగ్గు గనుల ద్వారా ఇంధన , పారిశ్రామికాభివృద్ధిలో, అలాగే తక్షణ అభివృద్ధికి అవకాశాలు లభిస్తాయి. ఈ బొగ్గు గనుల వేలం దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది.
NSD

**EAM-ASIA SOCIETY**

భారత్ - చైనా సంబంధాల్లో – విభేదాలు - వివాదాలుగా , పోటీ - ఘర్షణగా మారకూడదని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. న్యూఢిల్లీలో ఆసియా సొసైటీ అధ్యక్షుడు ,

సీఈఓ డాక్టర్ క్యుంగ్-వా కాంగ్‌తో జైశంకర్ నిన్న సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జైశంకర్ గతేడాది అక్టోబర్ నుంచి ఇరుదేశాల మధ్య సంబంధాలు కొంత మెరుగుపడ్డాయని, రెండు దేశాలు వివిధ ద్వైపాక్షిక అంశాలపై పని చేస్తున్నాయని, తమ మధ్య సంబంధాలను పునర్నిర్మించడానికి కృషి చేస్తున్నాయని అన్నారు. భారత్ చైనాలు అనేక అంశాలలో పోటీ పడతాయని , కానీ పోటీ ఉన్నంత మాత్రాన రెండు దేశాల మధ్య వివాదం ఉండాల్సిన అవసరం లేదని జైశంకర్ పునరుద్ఘాటించారు.

NSD

**BIHAR NCW**

దేశంలోని ప్రతి జిల్లాలో ప్రి-మారిటల్ కౌన్సెలింగ్ కేంద్రాలను ప్రారంభించనున్నట్లు జాతీయ మహిళా కమిషన్ తెలిపింది. కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహత్కర్ నిన్న పాట్నాలో విలేకరులతో మాట్లాడుతూ... ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 11 రాష్ట్రాల్లో ఇప్పటి వరకు 23 కేంద్రాలు ప్రారంభించినట్లు రహత్కర్ చెప్పారు. ప్రభుత్వ స్థలాలలో ఈ కౌన్సెలింగ్ కేంద్రాలు ప్రారంభి స్తామనీ, జిల్లా, మునిసిపల్ సంస్థల పర్యవేక్షణలో ఈ కేంద్రాలను నిర్వహిస్తామని అమె తెలిపారు. ఈ కేంద్రాలు వివాహం చేసుకునే జంటలకు - సామాజిక మనస్తత్వశాస్త్రం , ప్రవర్తనా అంశాలకు సంబంధించి కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి సహాయపడతాయని తెలియజేశారు.

**సౌండ్ బైట్ ... విజయ రహత్కర్**

NSD

**MORN. MCA-WEBINAR**

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈరోజు పిఎం ఇంటర్న్‌షిప్ పథకం కోసం అభ్యర్థి ఓపెన్ హౌస్ ను నిర్వహి స్తుంది. మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాన్ని దృశ్య మాధ్యమం ద్వారా నిర్వహిస్తుంది. ఈ చర్చా వేదికలో పాల్గొని , దరఖాస్తుదారులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. వారానికోసారి జరిగే ఈ ఓపెన్ హౌస్ లో - దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన

ప్రశ్నలకు మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, ప్రాజెక్టు నిర్వహణ బృందంతో పాటు సాంకేతిక నిపుణుల బృందం సమాధానాలు అందిస్తారు.

NSD

**LS - FAKE NEWS**

కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఫ్యాక్ట్ చెక్ యూనిట్ గత మూడేళ్లలో 1,500 లకి పైగా నకిలీ వార్తలను గుర్తించిందని సమాచార , ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ మంత్రి... ఇప్పటివరకు 72 వేలకు పైగా ప్రశ్నలు వచ్చాయని అన్నారు. పత్రికా సమాచార సంస్థకు చెందిన ఫ్యాక్ట్ చెక్ యూనిట్ , వాస్తవాలను తనిఖీ చేసి, సరైన సమాచారాన్ని దాని సామాజిక మాధ్యమ హ్యాండిల్స్ లో పోస్ట్ చేస్తుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వానికి సంబంధించిన నకిలీ వార్తలు , తప్పుడు సమాచార వ్యాప్తిని అరికట్టడానికి 2019 లో ఫ్యాక్ట్ చెక్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. ప్రభుత్వానికి సంబంధించి వార్తలపై ప్రజలు తమ ఫిర్యాదులను , అభ్యర్థనలను 8799711259 వాట్సాప్ నెంబర్ కు గానీ, పిఐబి ఫ్యాక్ట్ చెక్ యూనిట్ వెబ్‌సైట్ కు గానీ పంపవచ్చని అశ్విని వైష్ణవ్ తెలిపారు.

NSD

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

## US PRESIDENT

అమెరికాలోకి దిగుమతి చేసుకున్న అన్ని వాహనాలపై 25 శాతం సుంకాన్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. కొత్త దిగుమతి పన్నులు ఏప్రిల్ 2 వ తేదీ నుండి అమల్లోకి వస్తాయి . అలాగే అమెరికా వాణిజ్య లోటులో ఎక్కువ భాగానికి కారణమైన

దేశాలను లక్ష్యంగా చేసుకుని పరస్పర సుంకాలను విధించాలని ట్రంప్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అమెరికాలో కార్ల తయారీదారులను ప్రోత్సహించడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు ట్రంప్ చెప్పారు.

NSD

## S JAISHANKAR- US TRADE

వాణిజ్య ఒప్పందంపై భారత్ , అమెరికాలు చురుగ్గా చర్చలు జరుపుతున్నాయని విదేశాం గ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో థింక్- టంక్ ఆసియా సొసైటీ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ మంత్రి.. భారత్, అమెరికాతో తన ఇంధన సంబంధాలను పెంపొందించుకోవాలని చూస్తోందని అన్నారు. భారత్ దీర్ఘకాలిక అభివృద్ధికి సుస్థిరమైన ఇంధన వాతావరణం ఉండేలా చూ డాలని అన్నారు. వాణిజ్యంపై తాము బహిరంగంగా చర్చించామని , ఈ ఏడాది చివరి నాటికి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఫలితంగా ఇది సాధ్యమైందని జైశంకర్ అన్నారు.

**సౌండ్ బైట్ ... జై శంకర్**

NSD

## IMD-WEATHER

జమ్మూ కాశ్మీర్‌లో ఈరోజు మంచుతో పాటు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్, పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు , అరుణాచల్ ప్రదేశ్ లో రేపు, ఎల్లుండి ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ హెచ్చరించింది. లద్దాక్ లో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తమిళనాడు, పుదుచ్చేరి, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలోని కొన్ని ప్రాంతాలలో రాబోయే రెండు రోజుల్లో వేడి , తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు ఉంటాయని తెలిపింది. వాయువ్య భారత్ లో రానున్న రెండు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్

మేర పెరుగుతాయని, ఆ తర్వాత 3  నుంచి  5 డిగ్రీల సెల్సియస్ మేర తగ్గుతాయని ఆ శాఖ పేర్కొంది. ఈ నెల 29  ,  30వ తేదీలలో ఒడిశాలో పేడిగాలులు వీస్తాయని    కూడా ఆ  శాఖ తెలిపింది.

NSD

**KHELO INDIA - CLOSING CEREMONY**

ఢిల్లీలో జరుగుతున్న ఖేలో ఇండియా పారా గేమ్స్ 2025 ముగింపు వేడుకలు        ఈ  రోజు సాయంత్రం జరగు తాయి. భారత క్రీడా సంస్థ నిర్వహిస్తున్న ఈ వేడుకలకు యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే హాజరవుతారు. ఖేలో ఇండియా మిషన్ లో భాగంగా నిర్వహిస్తున్న పారా గేమ్స్       ,  ప్రతిభావంతులైన క్రీడాకారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఒక వేదికను అందించాయి. ఎనిమిది రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో పారా ఆర్చరీ, పారా అథ్లెటిక్స్, పారా బ్యాడ్మింటన్, పారా పవర్‌లిఫ్టింగ్, పారా షూటింగ్, పారా టేబుల్ టెన్నిస్ వంటి ఆరు క్రీడలలో 1,300 మందికి పైగా పారా-అథ్లెట్లు పాల్గొన్నారు.

NSD

**MORN. IPL CRICKET**

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో     భాగంగా  ఈరోజు హైదరాబాద్‌లో   జరిగే మ్యాచ్ లో     సన్‌రైజర్స్ హైదరాబాద్ -  లక్నో సూపర్ జెయింట్స్  తో తలపడుతుంది.  ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.  కాగా  నిన్న రాత్రి గౌహ తిలో జరిగిన మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు - రాజస్థాన్ రాయల్‌స్ పై 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 151 పరుగులు చేసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు 17.3 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసి విజయ లక్ష్యాన్ని   చేరుకుంది.. క్వింటన్ డికాక్ 97 పరుగులు చేసి  , కెకెఆర్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

NSD

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి ఈ మధ్యాహ్నం ఒంటి గంట 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

Ministry of Coal will launch the 12th tranche of commercial coal mine auctions in New Delhi today. Among the offered mines, 13 coal mines are fully explored, while 12 are partially explored, providing opportunities for both immediate and future development. The 12th tranche of commercial coal mine auctions aims to attract significant interest from domestic and international investors, reinforcing India’s commitment to self-reliance in energy and industrial growth.

**<><><>**

The National Commission for Women (NCW) has said that it will open a Premarital Counseling Centre in every district of the country. Talking to the media in Patna, NCW Chairperson Vijaya Rahatkar said these counseling centres will be opened at government spaces and it will be operated under the supervision of district or municipal bodies. Mrs. Rahtakar said these pre-marital centres will help those couples who are going to tie the knot. The Chairperson said at the centre counsel will provide help regarding social psychology and behavioral aspects of marriage.

**<><><>**

The External Affairs Minister Dr. S Jaishankar said that India and the US are holding very active and intense discussions on trade. He added that New Delhi is also looking at boosting its energy ties with the US and making sure that there's a stable, reasonable, predictable energy environment that is something crucial to India's long-term growth and development. Dr. Jaishankar said that on trade, they had a very open discussion and it is the result of the decision by Prime Minister Narendra Modi and US President Trump to have a bilateral trade agreement by fall this year.

**<><><>**

US President Donald Trump has declared a 25 per cent tariff on all imported vehicles entering the United States. The new import taxes will go into effect on April 2, the same date he plans to announce reciprocal tariffs aimed at the countries responsible for the bulk of the US trade deficit. Trump said, the measure aims to incentivise car manufacturers to establish

more production facilities within US borders.

**<><><>**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall and snowfall in Jammu and Kashmir today. Heavy rainfall accompanied by thunderstorms is also expected in Himachal Pradesh, Uttarakhand, and some parts of Punjab today. According to the IMD, maximum temperatures are expected to rise gradually by two to three degrees Celsius over the plains of Northwest India during the next two days and then fall by three to five degrees Celsius thereafter.

**MORN. MCA-WEBINAR**

The Ministry of Corporate Affairs (MCA) will host a virtual candidate open house today for the PM Internship Scheme, building on the success of its previous sessions. The interactive forum will offer invaluable insights and real-time answers to applicants' most pressing questions. A panel of experts, including the MCA senior officials, the project management team for policy and procedural concerns, and technical specialists, will give real-time answers to applicants' queries. Held on a weekly basis, these open houses serve as a crucial touchpoint for aspirants navigating the application process.